
నటసామ్రాట్
అక్కినేని నాగేశ్వరరావు
నటించు
రాజేశ్వరీ చిత్రా వారి
రంగుల తొలి చిత్రం
మహాత్ముడు
— శ్రీఫిలింస్.

తా రా గ ణ ం

నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు త్యాగరాజు, కె. కె. శర్మ, సురేంద్ర
నటశేఖర్ సత్యనారాయణ సిద్ధయ్యనాయుడు, తిలక్, భూసం
నటప్రపూర్ణ కాంతారావు నాగేశ్వరరావు, సంగీతరావు, కె. ఎస్. చలం
అల్లు రామలింగయ్య, గిరిబాబు సాంబశివరావు మొ॥

నటీమణులు:

ఊర్వశి శారద, ప్రభ, జి. వరలక్ష్మి, జయమాలిని, ఝాన్సీ, తిలకం మొ॥

అతిథినటవర్గం:

మురళీ మోహన్, ముక్కామల మరియు రోజా రమణి

వెల : 12 పైసలు

కథా సంగ్రహం

జమీందారిణి పార్వతమ్మకు, వేణుగోపాల్ కన్నబిడ్డ. నందగోపాల్ పెంచినబిడ్డ. ఇది లోకులనే మాట. కాని ఆవిడ దృష్టిలో యిద్దరూ సమానులే. నిజం చెప్పాలంటే నందగోపాలంటేనే ఆవిడకు ఎనలేని ప్రేమ. ఇద్దర్నీ గోపాల్ అనే పేరుతోనే పిలుస్తూ వుంటుంది. వారు ఆగర్భ శ్రీమంతులైనప్పటికీ, స్వర్గస్థులైన వారి తండ్రిగారి, ఆత్మ శాంతికై వారు కట్టించిన కాలేజీలోనే 'లెక్చరర్స్'గా పని చేస్తూ వుంటారు.

తల్లి పార్వతమ్మ కొడుకులిద్దరికీ పెళ్ళిచేసి, ఆ యింటి బాధ్యత వచ్చే తన కోడళ్ళకి అప్పగించాలని, ఎంతో ముచ్చటపడ్తూ, యిద్దర్నీ పెళ్ళికి ఒప్పించాలని ప్రతిరోజూ ఎంతో ప్రయత్నిస్తూ వుంటుంది. కానీ కొడుకులు మాత్రం మాకు నచ్చిన అమ్మాయిలు కనబడేంతవరకూ పెళ్ళి చేసుకోము, అంతవరకూ వీరాంజనేయ స్వామి భక్తుల్లా వుండిపోతాం అంటూ తల్లిని ఏడిపిస్తూ వుంటారు. కాలచక్రం తిరుగుతూ వుంది.

వేణుగోపాల్ సీత అనే అందమైన అమ్మాయి మధురగానానికి ఆకర్షితుడై, ఆవిడ్ని ప్రేమించాడు. తప్పకుండా పెళ్ళి చేసుకుంటాననికూడా మాటిచ్చాడు. ఈ పెళ్ళి విషయమై తల్లితో చెప్పబోతుండగా, బొంబేనుండి అర్జంటుగా రమ్మని ట్రంకాల్ రావడంతో, అసలు విషయం బయట పెట్టకనే రాత్రికి రాత్రే బొంబే వెళ్తాడు.

అలవాటు ప్రకారం సీత వేణుగోపాల్ రాకకై అందమైన పూలపొదల మాటున వేచి వుంటుంది. ఇంతలో రౌడీమూకవచ్చి, ఆవిడతో అసభ్యంగా ప్రవర్తిస్తారు. అప్పుడే అక్కడికొచ్చిన నందగోపాల్ వాళ్ళను చీవాట్లు పెట్టి, అక్కణ్నుంచి తరిమేస్తాడు. సీత అంద చందాలు చూచి ఆవిడ్ని తన జీవిత భాగస్వామిగా చేసుకోవాలనుకుంటాడు. ఈ విషయం తల్లికి చెప్పి, చేసుకుంటే ఆ అమ్మాయిని చేసుకుంటాను లేకపోతే ఆజన్మ బ్రహ్మచారిగా వుండిపోతాను, అని పట్టుపట్టడంతో యిక గత్యంతరంలేక, పార్వతమ్మ, సీత యింటికి, సాంప్రదాయ సిద్ధంగా పెళ్ళి ముహూర్తాలు కూడా పెట్టుకొని, వివాహ నిశ్చితార్థం చేసుకొంటుంది. అన్నయ్యకు పెళ్ళి కుదిరిందని పార్వతమ్మ బొంబేలో వున్న వేణుగోపాల్‌కి ట్రంకాల్ చేసి త్వరగా రమ్మన్నది. వేణుగోపాల్ అన్నయ్యకు పెళ్ళి కుదిరిందని ఎంతో సంతోషంతో వెంటనే విమానంలో బయలుదేరి యిల్లు చేరుకున్నాడు. అన్నయ్య చేతిలో వున్న శుభలేఖలు చూశాడు. నందగోపాల్, సీత, ఫోటోలు కనబడ్డాయి. తనపై పిడుగులు, పర్వతాలు పడ్డటయింది.

అఘాతంలోపడి కాసేపు తర్వాత తేరుకున్నాడు. గుండె నిబ్బరంతో ఒక నిర్ణయానికి కొచ్చాడు.

తనకు జరుగుతున్న పెళ్ళి నందగోపాల్‌తో అని తెలుసుకున్న సీత, ఆగ్రహానికి అంతులేకుండా వుంది. పులిలా రొప్పుతూ వుంది. 'వదినా' అంటూ ప్రవేశించాడు వేణుగోపాల్. ఆ పిలుపుకు ఉలిక్కిపడ్డ సీత.... అతనిపై ప్రశ్నల వర్షం కురిపించింది. వేణుగోపాల్ శాంతంగా అన్నిటికీ సమాధానం చెప్పి చివరికి అన్నయ్యతో పెళ్ళికి ఆవిడ్ని ఒప్పించాడు. పెళ్ళి జరిగిపోయింది. పార్వతమ్మ యింటికి సీత పెద్ద కోడలిగా కాపురానికొచ్చింది.

గత జీవితాన్ని గురించి యిటు వేణుగోపాల్, అటు సీత యిద్దరూ మరిచేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పెళ్ళయిన దగ్గర్నుంచి, వేణుగోపాల్ యింటికి రావడం లేదు. తల్లి పార్వతమ్మ కొడుకు విషయం గురించి కంగారుపడి పోతూ వుంది. ఎందుకు వేణుగోపాల్ యింటికి రావడం లేదు, అనే విషయం అర్థం చేసుకున్న 'సీత' ఆ రాత్రి తోటలో ఒంటరిగా కూర్చొని, జ్వరంతో మూలుగుతున్న వేణుగోపాల్ దగ్గరికొచ్చి, అతన్ని ఒప్పించి, యింటికి తీసుకెళ్తూ వుంటుంది. ఇంతలో వర్షం వస్తుంది. దారిలో తడుస్తూ వస్తూండగా, కార్లో వస్తున్న నందగోపాల్ యిద్దర్నీ చూస్తాడు. అనుమానబీజం మొలకెత్తుతుంది. ఇద్దర్నీ కార్లో ఎక్కించుకుని ఇంటికి తీసుకువెళ్తాడు. వర్షంలో తడవడం వల్ల, వేణుగోపాల్‌కి స్పృహ లేనంతగా జ్వరం వచ్చింది. అందరూ మంచం చుట్టూరా వున్నారు. వదిన్ని గురించి, వాళ్ళ గత జీవితాన్ని గురించి పలవరించసాగాడు. నందగోపాల్‌కి అనుమానం ఎక్కువైంది. దీనికితోడు వాళ్ళ యింటి మేనేజర్ బసవయ్య, సీతకు, వేణుగోపాల్‌కు పెళ్ళిగాక ముందునుంచి ఏదో అక్రమ సంబంధం వుందని, అతనిక లేనిపోనివి చెప్పి త్రాగుడు నేర్పిస్తాడు. నందగోపాల్ చిత్తుగాతాగి మత్తులో తమ్ముడ్ని, భార్యను చంపాలని తుపాకి తీసుకొని, గెస్టుహౌస్‌నుండి, తన యింటికి పరుగెడ్తాడు. తమ్ముణ్ని చంపాలని వచ్చిన అన్నయ్య చేతికి, తల్లి పార్వతమ్మ ఒక ఉత్తరం యిచ్చి గొల్లుమంటుంది.

కోపోద్రిక్తుడై తమ్ముణ్ని, కాల్చి చంపాలని తుపాకీతో వచ్చి ఉత్తరం చదివిన నందగోపాల్ ఎందుకు నిశ్చేష్టుడయ్యాడు ?

ఇన్నిటికీ, ఆ ఉత్తరంలోని సారాంశం ఏమిటి ?
వేణుగోపాల్ ఏమయ్యాడు ?
పచ్చగా కళకళలాడుతూవుండిన ఆ సంసారం సంగతేమిటి?

వీటికి సమాధానం 'మహాత్ముడు' రంగుల చిత్రం వివరంగా చెబుతుంది.

పాటలు

పాట నెం. 1

రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల

పల్లవి :

ఎంత మధురం ఈ క్షణం
ఎంత తీయని అనుభవం
చల్లగా తల్లిలా లాలించే ఈ నందనం ॥ఎంత॥

చరణం : 1

పూర్ణచంద్ర మణికాంతులే నయనాలుగా
ఉదయ సూర్యకిరణాలే చరణాలుగా
అవతరించిన అందగాడే
బ్రతుకు తోటలో పదం మోపితే
ఎంత మధురం ఆ క్షణం ॥ఎంత॥

చరణం : 2

సుందర దరహాసాలే సుమదళాలుగా
సురుచిర మృదు భావాలే పరిమళాలుగా
నవనవలాడే నవవసంతుడే
నన్నే వలచి నా వాడైతే
ఎంత మధురం ఆ క్షణం ॥ఎంత॥

పాట నెం. 2

రచన : డా. సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల, రామకృష్ణదాస్

పల్లవి :

ఎదురుగా నీవుంటే
ఎన్నెన్ని రాగాలో
చల్లని నీ మదిలో
ఏ శ్రావణ మేఘాలో ॥ఎదురుగా॥

చరణం : 1

అతడు : నీవాలు కన్నులలోన నీలాల రాగాలెన్నో
నీ చిగురు మోవిపైన సిరికెంపుల రాగాలెన్నో
ఆమె : నిత్యవసంతుడు నీడగవుంటే చిత్రవర్ణరాగాలెన్నో
॥ఎదురుగా॥

చరణం : 2

ఆమె : కమల రమణి విరబూయునులే అరుణోదయ వేళలో
కలువ చెలువ తెరతీయునులే చంద్రోదయ వేళలో
అతడు: వలచిన హృదయం పులకించునులే
చెలి వలపుల జోలలో ॥ఎదురుగా॥

చరణం : 3

ఆమె : మనసైన పందిరి కోసం మరుమల్లె తీగసాగె
అతడు: సెలయేటి కలయిక కోసం కడలిరేడు తానెదురేగె
ఇద్దరు: ఆ అల్లికలో ఆ కలయికలో అనురాగ వీణ మ్రోగె
॥ఎదురుగా॥

పాట నెం. 3

రచన : పాడినవారు :
డా॥ సి. నారాయణరెడ్డి పి. సుశీల, రామకృష్ణదాస్

పల్లవి :
ఎంతగా చూస్తున్నా
వింతగానె వుంది కను
లెంత మూసుకున్నా గిలి
గింతగానే వుంది ॥ఎంతగా॥

చరణం : 1

ఆమె : గదిలో ఒంటరిగా వున్నపుడు నా
మదిలో నీవే నీవే మెదులు తున్నపుడు
కంటికి కునుకేదీ
రేయికి పగలేదీ
నీవే నా వెలుగని
ఎలా ఎలా తెలిపేది ॥ఎంతగా॥

చరణం : 2

అతడు: తోటలో తొలిసారిగ నిన్నుచూసినపుడు నీ
పాటలో నింగినేలా పరవశించినపుడు
పాటకు రూపమే కలిగిందో నీ
రూపమే పాటగా నిలిచిందో
ఏ నవకవితలోన
ఎలా ఎలా తెలిపేది ॥ఎంతగా॥

చరణం : 3

ఆమె : వలపే మందిరమై వున్నపుడు నే
కొలిచే దైవం నీవై ఎదుట వున్నపుడు
వలపుల మందిరమే
పరిణయ మండపమై
జే గంటలు శుభమస్తని
పదే పదే పలికెనులే ॥ఎంతగా॥

పాట నెం. 4

రచన :
డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు :
పి. సుశీల

సాకీ : పాడనా – ఈ రేయి పాడనా
నీ కోసమే పాడనా

పల్లవి :
చందమామ వీణియపైన
తెలివెన్నెల తీగలపైన
కరిగే, కలలే, స్వరాలుగా పాడనా నే పాడనా

చరణం : 1
మనసులోన మెరిసే రూపం
మౌనంలో కరిగింది
పెదవిపైన విరిసే రాగం
హృదయంలో వెలిగింది
మౌనంలోన, గానంలోన
మధురిమ ఏదో వున్నదనీ పాడనా నే పాడనా

చరణం : 2
ఏ రెమ్మకు పూచిన సుమమో
నీ పూజకు నిలిచింది
ఏ జన్మల నోముల ఫలమో
ఇరువురినీ కలిపింది
ఆరాధనలో ఆవేదనలో
ఆశల పున్నమి వున్నదనీ పాడనా నే పాడనా

పాట నెం. 5

రచన: డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు: పి. సుశీల, రామకృష్ణదాస్

పల్లవి:

రాధ: చిట్టిపాపా చిన్నిపాపా
చిగురుపాపా చిన్నారిపాపా
ఎందుకో నిన్ను కన్నాను ఇం
కెందుకో యిలా యిలా బ్రతికున్నాను ॥చిట్టి॥

చరణం 1:

వేణు: ఇల్లంతా పసిడి వెలుగున్నా నీ
తల్లిమనసు చీకటిలా వున్నది
జీవితమే ఎడారిలా ఎదుట నిలిచినా నీ
చిరునవ్వే వూపిరిగా బ్రతికి వున్నది బ్రతుకుతూ
వున్నది ॥చిట్టి॥

పల్లవి:

సీత: చిట్టిపాపా చిన్నిపాపా
చిగురుపాపా చిన్నారిపాపా
తీయగా కలలే కన్నాను మనసు
రాయిగా యిలా యిలా బ్రతికున్నాను ॥చిట్టి॥

చరణం 2:

మీనాన్న నన్ను కాదన్నా నా
ప్రాణంలా నిన్ను చూసుకుంటాను

వేణు: ఈ లోకం ఆ దైవం ఏమంటున్నా
ఈ పాపను కను పాపగ కాచుకుంటాను కాపాడు
కుంటాను ॥చిట్టి॥

పాట నెం. 6

రచన: డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు: రామకృష్ణదాస్, కోరస్

పల్లవి:

వేణు: మనిషి మనిషిగా బ్రతకాలంటే
మంచిని పెంచాలి
మంచి యన్నది పెంచాలంటే
మనసే పెరగాలి ప్రతి
మనిషీ ఎదగాలి ॥మనిషి॥

చరణం 1

వేణు : ద్వేషం నిండిన మోడు బ్రతుకులో స్నేహం
పూ పులు పూయాలి
చీకటి ముసిరిన గుండెల్లో విజ్ఞానకాంతులే విరియాలి
సమతా వేదం చదువుకొనీ
మమతాగీతం పాడుకొనీ
ప్రతి మానవుడూ ఒక మహాత్ముడై
జాతి గౌరవం కాపాడాలి ॥మనిషి॥

చరణం 2 :

వేణు : అందరూ జన్మించేది జనని కడుపులోనే
అందరూ కనుమూసేది ధరణి పొరలలోనే
కొందరికే భోగాలెందుకు
సంపదలో తేడాలెందుకు
శ్రమ విలువే గుర్తించనినాడు
జాతి పురోగతి లేనేలేదు ॥మనిషి॥

చరణం 3 :

వేణు : శ్రమజీవుల నిట్టూర్పులలో సుడిగాలులు పడ
గెత్తకముందే
దళిత మానవుల స్వేదంలో దావాగ్నులు చెలరేగక
ముందే
సత్యం నెత్తురు చిందకముందే
సహనం కత్తులు దూయక ముందే
సమాజం కనువిప్పాలి
జాతి సమైక్యత సాధించాలి ॥మనిషి॥

పాట నెం. 7

రచన :
కొసరాజు

పాడినవారు :
రమేశ్, ఆనంద్, విల్సన్,
ఎల్. ఆర్. అంజలి

పల్లవి :

బసవయ్య : రంభలాగున్నది రమ్మి తీసుకొచ్చింది
మేనకలాగున్నాది మేక దొలు తెచ్చింది

వేసుకో నా సామిరంగా చివరికి
ఏఁమౌతుందో చూసుకో

చరణం : 1

నందగోపాల్ :

విసిరావంటే ఓరచూపు
ఎక్కిపోతుంది ఎంతో కైపు

జయంతి :

ఓరచూపుకే ఉలిక్కిపడతావే
నా వెచ్చని కౌగిలి ఎఱ్ఱని చెక్కిలి
ఒంపులు, సొంపులు, నిన్నుపిలిస్తే ఏమౌతావో

॥రంభ॥

చరణం : 2

గిరి : ఎందరెందరో కన్నేసిన
అందగాడు ఉన్నాడూ
స్వర్గానికి నిచ్చెనవేసి మబ్బుల్లో కూర్చున్నాడు

జయంతి :

అందుకే నా పెదవుల మధువూ అందిస్తానూ
ముందు ముందు మోజులన్నీ తీరుస్తాను

॥రంభ॥

చరణం : 3

నందగోపాల్ :

రేపటి మాటా మనకు వద్దు
ఇప్పటి సుఖమే ఎంతో ముద్దు

జయంతి :

వట్టి ముద్దుకే మురిసిపోతావే
నే మల్లిపూవుల పందిరి కింద
పానుపు పరచి రారమ్మంటే, ఏమౌతావో

॥రంభ॥

*

సాంకేతిక నిపుణులు

మాటలు	„	ఆచార్య ఆత్రేయ
పాటలు	„	డా॥ సి. నారాయణరెడ్డి, కొసరాజు
సంగీతం	„	టి. చలపతిరావు
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	„	పి. యస్. సెల్వరాజ్
ఆపరేటివ్ కెమేరామెన్	„	హరనాథ్
స్టిల్స్	„	పి. భాస్కరరావు
నృత్యాలు	„	చిన్ని, సంపత్, తార
ఎడిటింగ్	„	ఇ. వి. షణ్ముగం
అసోసియేట్ డైరెక్టర్	„	యమ్. రోసిరాజు
రికార్డింగ్ రీ-రికార్డింగ్	„	పి. వి. కోటేశ్వరరావు (జెమిని)
డైలాగ్ రికార్డిస్ట్	„	కృష్ణంరాజు (అన్నపూర్ణా స్టూడియో)
కళ	„	జి. వి. సుబ్బారావు
మేకప్	„	చౌదరి, రాము, రమణ
కాస్ట్యూమ్స్	„	రామారావు, జీనార్ట్, కోటేశ్వరరావు
శిరోజాలంకరణ	„	సుబ్బారావు, ప్రభ
ప్రొడక్షన్ కంట్రోలర్	„	అక్కినేని వెంకటరత్నం
ప్రొడక్షన్ మేనేజర్	„	డి. కోటేశ్వరరావు

నిర్మాణం, నిర్వహణ	వి. కృష్ణమూర్తి
కథ, స్క్రీన్ ప్లే, నిర్మాణం దర్శకత్వం	ఎమ్. ఎస్. గోపీనాథ్
స్టూడియో	అన్నపూర్ణ (హైదరాబాద్)

స హా య కు లు :

దర్శకత్వం	„	ఎస్. కుమార్, కె. నాగరాజు
కూర్పు	„	ఎ. సుబ్రహ్మణ్యం, కె. ఆర్. మోహనరావు
కళ	„	సూర్యనారాయణ
కెమేరా	„	శర్మ, వెంకటేశ్వరరావు
మేకప్	„	అంజయ్య, బాలాజీ, ఈశ్వర్
పుష్పాలంకరణ	„	కె. పర్వేశ్
ప్రొడక్షన్	„	ప్రకాశ్, చంద్ర, మురళి, నరసింహులు, నారాయణరెడ్డి, ప్రసాద్, అప్పారావు, జగ్గయ్య.
డ్రైవర్స్	„	వెంకటేశ్వరరావు, యూసెఫ్, సత్యం, సుబ్బయ్య, సూర్యనారాయణ.


ఎమ్.ఎస్.గోపీనాథ్